W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

1-10-2025





## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమైన బతుకమ్మ పండుగ

ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని సింగరేణి మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పి.వి.కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు.

10

## ఎన్నికల విజయవంతనికి సహకరించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలునిష్పక్షపాతంగా పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పేర్కొన్నారు.

06



04

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమైన బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని సింగరేణి మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పి.వి.కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు.



# గోదావరి ఉగ్రరూపం

- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ
- చర్ల దుమ్ముగూడెం వాజేడు వెంకటాపురం మండలాలకు ఇబ్బందులు

03

భద్రాచలం, మహా

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు గోదావరి నీటిమట్టం 50 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. ఈరోజు ఉదయం గోదావరి నీటిమట్టం 48 అడుగులు దాటడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నీటిమట్టం పెరగడంతో భద్రాచలం నుంచి పలు మండలాలకు రాకపోకలు నిలిచిపోయా యి. మరోవైపు స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద గోదావరి నీటిమట్టం ఉధృతంగా ప్రవహించడంతో విద్యుత్ స్తంభాలు, స్నాన కట్టాల వద్ద మెట్లు వరదనీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట భవనం వరకు వరద నీరు చేరాయి.



07

## జాతర చూద్దాం...రండి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద జాతర కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ తల్లిజాతం. దసరా వచ్చిందంటే సింగరేణి కాలరీస్ పరిసర ప్రాంతాలలో జాతర సందడి నెలకొంటుంది. విజయదశమి రోజున ప్రారంభమయ్యే శ్రీకోటమైసమ్మతల్లి జాతర ఐదు రోజులు పాటు రాత్రి పగలు నిరంతరాయంగా సాగుతుంది.



07

## డీలక్స్ లో ఫ్రీ టికెట్ ఇవ్వాలంటూ బస్సును అడ్డుకొని మహిళ హల్ చల్

డీలక్స్ బస్సు ఎక్కిన మహిళ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలంటూ హల్ చల్ చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇవాళ చోటు చేసుకుంది. లక్ష్మీ దేవిపల్లి మండలం శేషగిరినగర్ పంచా యతీకి చెందిన బోయ చిట్టి (36) కొత్త గూడెం బస్టాండ్లో ఖమ్మం వెళ్లే డీలక్స్ బస్సు ఎక్కింది.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



**మణుగూరు, మహా:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం మణుగూరు పట్టణం ఆధ్యాత్మికతతో కళకళలాడింది. మనకి సింగారం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర దుస్తులు ధరించి, భవాని మాల కట్టుకొని, కుండలను పసుపు కుంకుమలతో, వేపరెమ్మలతో అలంకరించి తలపై మోపి మహిళలు పట్టణంలో ఊరేగి ంపు ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్లో భవాని మాల ధరించిన మాతలు అమ్మవారి జానపద పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేయగా, అక్కడి వాతావరణం భక్తి రసమయంగా మారింది. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ అర్చకులు శ్యామ్ ఆధ్వర్యంలో సాగిన బోనాలతో ఊరేగిన ప్రతి అడుగూ అమ్మ తల్లికి అర్పణ అనే భక్తి భావాన్ని ప్రతిబింబించింది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సిద్ధం..



**మణుగూరు, మహా :** పినపాక నియోజకవర్గం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని టిడిపి నాయకులు వట్టం నారాయణ దొర అన్నారు. హనుమాన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం టిడిపి మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి ఆడ్ హక్ కమిటీ సభ్యులు వట్టం నారాయణ దొర అధ్యక్షత వహించి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. తెలుగు ప్రజలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది టిడిపి జెండానేనని, దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా ప్రజల జీవితాలను టిడిపి స్థాయిలో ప్రభావితం చేయలేదని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది టిడిపి ఆవిర్భావం ముందు.. ఆ తరువాతగా విభజింపబడిందన్నారు. నేటికీ ప్రజలు దాన్ని గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి, ప్రజల్లోకి వెళ్లి విశేష స్పందనను సాధించామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చల భారతి, టౌన్ అధ్యక్షులు యాలమటి పూర్ణచంద్రరావు, మాజీ మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, నాయకులు మల్లిడి లోకేష్, యార్లగడ్డ రాజా, మద్దెల భద్రయ్య, అంచె వెంకట్రావు, పట్టణ ఉపాధ్యక్షులు పాల్వాయి సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ల ఆంజనేయలు తదితరులు పాల్గొన్నారు.

## పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారిగా వీరభద్రరావు



**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారిగా అడిషనల్ జనరల్ మేనేజర్ పెద్దమల్ల వీరభద్రరావు నియమితులయ్యారు. కొండాపురం భూగర్భ గని ప్రాజెక్ట్ ఆఫీసర్గా విధులు నిర్వహించిన వీరభద్రరావు, ఇటీవల పదోన్నతి పొంది పీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సింగరేణి 11 ఏరియాలలో అతిపెద్ద ఉపరితల గని ప్రాజెక్ట్కు అధిపతిగా బాధ్యతలు చేపట్టడం గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టును అగ్రస్థానంలో నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## కుల రహిత సమాజం కై పోరాడుదాం



**టేకులపల్లి - మహా :** జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ ద్వారా దేశంలో కులరహిత సమాజంకై ఎన్నో పోరాటాలు వేచారని తను తన సహచరి సావిత్రిబాయి పూలే జీవితాంతం కులరహిత సమాజం కు దోపిడి సమాజానికి వ్యతిరేకంగా పోరాడారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు ఎ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ అన్నారు. టేకులపల్లి లో సత్యశోదక్ 135వ జయంతిని పురస్కరించుకొని వారు మాట్లాడారు జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు దేశంలో పాలక పార్టీలు కుల మతాలను ప్రోత్సహిస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్నాయని వారు అన్నారు.దేశంలో ప్రజలు యువకులు, కార్మికులు మేధావులు పాలకవర్గాల కుల రాజకీయాలను మత రాజకీయాలను అర్థం చేసుకొని కులరహిత సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు . ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గుగులోత్ రామచంద్ పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ ఐ ఎఫ్ టి యు టేకులపల్లి అధ్యక్షులు బోడ మంచా శంకర్ వెంకట రామ్ బోడ మంగిలాల్ ఎట్టి నరసింహారావు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు..

## ఆశావాహులలో నిరాశ వాతావరణం

**మణుగూరు, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు వెలువడటంతో పినపాక నియోజకవర్గం అంతటా ఆశావాహుల కలలపై నీరాశ జల్లు కురిసినట్లైంది. గత కొన్ని వారాలుగా మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాల కోసం ఉత్సాహంగా ప్రయత్నాలు చేస్తున్న నాయకులు ఒక్కసారిగా స్తబ్దులైపోయారు.




### పట్టణాలు కత్తెరలో..

పినపాక నియోజకవర్గం లోని మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు వంటి పారిశ్రామిక మండలాలు ఎప్పటిలాగే జనరల్ కేటగిరీ అభ్యర్థులకు ఆశాజనకంగా ఉండగా.. రిజర్వేషన్ల తూటా వీటిపై పడ్డది. దీంతో ఆ ప్రాంతాల్లో పోటీ చేయాలని భావించిన సీనియర్ నేతలు, కొత్తవారు నిరాశలో మునిగిపోయారు. మరోవైపు జెడ్పిటిసి స్థానాలు నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాలైన అల్లపల్లి మండలం జనరల్ మహిళ, గుండాల మండలం జనరల్ కేటగిరీలకు కేటాయించడంతో కొత్త హోరాహోరీకి నాంది పలికింది.

### ఆశావాహులలో చల్లని నీళ్లు..

జిల్లా పరిషత్ స్థానాలే కాకుండా ఎంపీటీసీ స్థానాలు కూడా తారుమారు కావడంతో అభ్యర్థుల ఆశల్లో చల్లని నీళ్లు చల్లిన పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీ రిజర్వేషన్లు కూడా అదే తరహాలో ఉండటంతో ఒక్కసారిగా ఎన్నికల వేడి చల్లారిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పిన నాటి నుంచి మొదలు నోటిఫికేషన్ వచ్చిన నాటి వరకు ఉత్సాహం గా ముందుకు వచ్చిన స్థానిక నేతలు ఇప్పుడు వెనక్కి తగ్గి మౌనం వహిస్తున్నారు.

### రేణుక అక్షరం మహిళ మండలి సన్నాహకాలు..

ఈ క్రమంలో మణుగూరులో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రేణుక అక్షర మహిళా ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా సీనియర్ నాయకురాలు ఎండి షబానా అధ్యక్షత వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ, విధి విధానాల గురించి ముఖ్యమైన విషయాలను వివరించారు. సమావేశంలో మహిళా అధ్యక్షురాలు పూనెం సరోజ, కోరి శ్యామల, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, బాడీష పార్వతి, పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మొత్తం మీద పినపాక నియోజకవర్గం అంతటా రిజర్వేషన్ల కత్తెరతో ఆశావాహుల గుండెల్లో గుబులు మొదలయినా.. పార్టీలలో లెక్కల పన్నాగం మాత్రం ముమ్మరంగానే సాగుతోంది. వచ్చే రోజుల్లో అభ్యర్థుల ఎంపిక, పార్టీ టికెట్ల కేటాయింపులోనే నిజమైన హోరాహోరీ మొదలుకానుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

### పార్టీలలో లెక్కల పన్నాగం..

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇప్పటికే ఆశావాహుల జాబితాను సేకరించాలని ఆదేశించారు. రిజర్వేషన్ కేటగిరీల ప్రకారం ఆయా మండలాలు, వార్డుల వారీగా అభ్యర్థుల అవకాశాలు ఎలా ఉన్నాయో ఖరారు చేయడానికి పార్టీ ముమ్మరంగా కదులుతోంది. ప్రత్యేకంగా జనరల్ కేటగిరీ వార్డుల ఓటర్ లిస్టులను పార్టీ నాయకులు గాలిస్తూ తమ గెలుపు అవకాశాలపై లెక్కలు వేసుకుంటున్నారు. ఇక కాంగ్రెస్‌లో మాత్రం బహిరంగంగా కాకుండా చాప కింద నీరులా పోటీ పెరుగుతోంది. కొందరు సీనియర్ నేతలు గోప్యంగా తమ ప్రణాళికలు రచించుకుంటుండగా, యువ నేతలు అయితే నేరుగా బాహాటంగా ఎన్నికల రంగంలోకి దిగేందుకు సన్నద్ధమవుతు న్నారు. టీడీపీ మండల, జిల్లా స్థాయిలో సన్నాహక సమావేశాలు మొదలు పెట్టినా, రిజర్వేషన్లు వారికీ పెద్ద తలనొప్పిగానే మారాయి.**

### పార్టీలలో లెక్కల పన్నాగం..

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇప్పటికే ఆశావాహుల జాబితాను సేకరించాలని ఆదేశించారు. రిజర్వేషన్ కేటగిరీల ప్రకారం ఆయా మండలాలు, వార్డుల వారీగా అభ్యర్థుల అవకాశాలు ఎలా ఉన్నాయో ఖరారు చేయడానికి పార్టీ ముమ్మరంగా కదులుతోంది. ప్రత్యేకంగా జనరల్ కేటగిరీ వార్డుల ఓటర్ లిస్టులను పార్టీ నాయకులు గాలిస్తూ తమ గెలుపు అవకాశాలపై లెక్కలు వేసుకుంటున్నారు. ఇక కాంగ్రెస్‌లో మాత్రం బహిరంగంగా కాకుండా చాప కింద నీరులా పోటీ పెరుగుతోంది. కొందరు సీనియర్ నేతలు గోప్యంగా తమ ప్రణాళికలు రచించుకుంటుండగా, యువ నేతలు అయితే నేరుగా బాహాటంగా ఎన్నికల రంగంలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నారు.**

# బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనను ప్రతిబింబిస్తుంది..





**మణుగూరు, మహా :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమైన బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని సింగరేణి మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పి.వి.కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ... మహిళామణుల భక్తి, సృజనాత్మతలకు బతుకమ్మ పండుగ గొప్ప నిదర్శనమన్నారు. లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ జరిగే ఈ ఉత్సవం పవిత్రమైనదే కాక విశిష్టమైనదన్నారు. ఈ కార్యక్రమ విశిష్ట అతిథిగా పాల్గొన్న ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మహిళలు మాత్రమే జరుపుకునే బతుకమ్మ సంబరాలు తెలంగాణ సాంస్కృతిక ఆభరణం. దుర్గాదేవి రూపంలో పూజలు అందుకొని మహిళలందరినీ సుఖసంతోషాలతో ఉండేలా దీవిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కళాత్మకంగా పేర్చిన బతుకమ్మలను ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు న్యాయనిర్ణేతలుగా ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులు ఏరియా జిఎం దుర్గం రామచందర్, ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఇతర గౌరవ అతిథుల చేతుల మీదుగా విజేతలకు ప్రదానం చేయబడింది. కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం బి శ్రీనివాస చారి, ఏఎస్ఓ వెంకట రామారావు, ఏజిఎం (ఐఈడి) రాంబాబు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, గుర్తింపు సంఘం నాయకులు వై రాంగోపాల్, సిఎమ్ఓఏఐ జనరల్ సెక్రటరీ మధన్ నాయక్, ప్రాతినిధ్య సంఘం నాయకులు వి కృష్ణం రాజు, డిజిఎం (సివిల్) జి శివ ప్రసాద్, డాక్టర్ శేషగిరి, క్వాలిటీ విభాగం హెచ్ఓడి ఎస్ నాగ రమేశ్, ఎస్ఇ (ఈ అండ్ ఎం) శోభన్ బాబు, సంక్షేమ అధికారులు సింగు శ్రీనివాస్ రావు, వి.రామేశ్వర రావు, డి.నరేశ్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే.శ్రీనివాస్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, సేవ కార్యదర్శి షాకిర, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు మరమత్తులు చేపట్టాలి



**జూలూరుపాడు, సెప్టెంబర్ 30, (మహా):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులన్నీ దెబ్బతిని గుంతల మయంగా మారి తరసు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారాయని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె చాంద్ పాషా తెలిపారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టి రోడ్లకు మరమ్మత్తులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాడైన రోడ్లపై వాహనదారులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతూ ప్రమాదాల అంచున ప్రయాణాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. రోజు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, వెంటనే మండల వ్యాప్తంగా పాడైన రోడ్లను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## దుర్గాదేవి కి ప్రత్యేక పూజలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మగూడెం గ్రామంలోని గండు గణేష్ కమిటి వారి ఆధ్వర్యంలో హెూమం ను నిర్వహించారు. గ్రామానికి చెందిన అడపాల రామారావు దంపతులు రూ.10,016 నగదు ను కానుక గా అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.








## సెప్టెంబర్ నెలలో 86 శాతం బొగ్గు ఉత్పత్తి

**మణుగూరు, మహా :** సింగరేణి బొగ్గు కంపెనీ మణుగూరు ఏరియాలో సెప్టెంబర్ మాసంలో 86% బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. మంగళవారం జిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకతల వివరాలను జిఎం వెల్లడించారు. సెప్టెంబర్ నెలలో ఏరియా పరిధిలోని ఉపరితల గనులు, భూగర్భ గనుల్లో మొత్తం 6 లక్షల 47 వేల 987 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో 51 లక్షల 76 వేల 816 క్యూబిక్ మీటర్ల మట్టి తొలగించామన్నారు. దీంతో ఓబి వెలికితీత పనుల్లో 55 శాతం ఫలితాన్ని సాధించామన్నారు. ఏరియాలో అధిక శాతం వర్షాలు కురిసినప్పటికిని ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు అహర్నిశల కృషి చేశారన్నారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో అందరి సహకారం కీలకమని అన్నారు. దీంతోపాటు పాటు సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టామని జిఎం తెలిపారు. ఈ నెలలో పింఛన్, గ్రాట్యుటీ, ఎఫ్బిఐఎస్ (సంచయాలు), లాంగ్ సర్వీస్ అవార్డు, హెల్త్ స్కీమ్, మెడికల్ క్యాంపులు వంటి మొత్తం 86 కేసులు పరిష్కరించబడ్డాయని, గ్రేడ్ ప్రమోషన్లలో భాగంగా 26 మంది సిబ్బందికి ప్రమోషన్లు కల్పించామని చెప్పారు. సమావేశంలో ఏరియా అధికారులు వీరభద్రరావు, చంద్రశేఖర్, సలగల రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం అభివృద్ధికి సహకరించండి

**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం పట్టణం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన సంస్థ ప్రధాన కార్యాలయంలో సింగరేణి చైర్మన్ బలరాంను స్వయంగా కలిసి పలు ప్రతిపాదనలు ముందుంచారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాలకు సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిఎస్ఆర్ ఫండ్ సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరడం జరిగిందని కూనంనేని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి డిఎస్పి ఆఫిసు మీదుగా హేమచంద్రాపురం గ్రామం వరకు వున్న రోడ్డు సింగరేణి సంస్థ భారీ వాహనాల రాకపోకలవల్ల శిథిలమైందని దీన్ని సింగరేణి యాజమాన్యమే పునర్మించి ప్రజల అసౌకర్యాన్ని నివారించాలని కోరామని తెలిపారు. సింగరేణి కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కావల్సిన మౌలికవసతుల కల్పనకు యాజమాన్యం చొరవ చూపాలని పేర్కొన్నారు. రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లో మాజీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే స్వాధీనంచేసి విద్యుత్, త్రాగునీటి వసతి కల్పించాలని కోరామన్నారు. కార్మిక వాడల్లో శిథిలమైన రోడ్లను నిర్మించాలని, నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని తన ప్రతిపాదనపై అధికారి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కె సాబీర్ పాషా, వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు వున్నారు.



# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం టౌన్, మహా:** దళిత సంఘాల నాయకులందరూ భారతరత్న అంబేద్కర్ ఆశయాల సాధన కొరకు పనిచేస్తూ అందరూ ఐకమత్యంతో అన్నదమ్ముల్లాగా కలిసి ఉండాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కమిటీని యధాతథంగా ధ్రువపరిచి దాని బాధ్యతలను కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల ఉత్తర్వుల కాపీని మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ సాధనంలో అహర్నిశలు కృషిచేసిన ఇద్దరు దళిత ఉద్దండ నాయకులు వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ కు, రెండవ వ్యవస్థాపక అధ్యక్షులు కూసపాటి శ్రీనివాస్ కు, కమిటీ సభ్యులు డైరెక్టర్ లందరికీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ కు కావలసిన కిచెన్ షెడ్ టాయిలెట్లకు ఇతర మరమ్మతులకు ఎమ్మెల్యే నిధులనుండి 17 లక్షలు మంజూరు చేసినట్లుగా తెలిపారు. అవసరమైతే మరికొన్ని నిధులను సమకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులందరూ కూడా అన్నదమ్ముల లాగా కలిసిమెలిసి ఐకమత్యంతో పనిచేస్తూ భారతరత్నం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ అధికారిక



కమిటీలో వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ కూసపాటి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులుగా సలిగంటి శ్రీనివాస్, జెబి శౌరీలు, కమిటీకి అధ్యక్షులుగా మందా హనుమంతు, మాల సామాజిక వర్గం నుండి 14 మందిని గిడ్ల పరంజ్యోతిరావు, సబ్బారపు మధుసూదన్ రావు, అంతోటి పాల్, పూల రవీందర్, కొప్పరి నవతన్, కోట శివశంకర్, సబ్బారపు నాగేందర్ కూరపాటి రవీందర్, పోలమూరి శ్రీనివాస్, తుంపురి శివ, కొచ్చర్ల జోసెఫ్, ఉల్లోజి వెంకట్, దాసరి అశోక్ రాధారపు లింగేష్ లను, మాదిగ సామాజిక వర్గం నుండి కంచర్ల జమలయ్య, బొంకూరి పరమేష్, మారపాక రమేష్, తాండ్ర వెంకటేశ్వర్లు, కోలపురి ధర్మరాజు, గుండా రమేష్, దాసరి శ్రీను, ఇనగల మొగిలి, చదలవాడ సూరి, ఇల పోగు సురేష్, బరిగల భూపేష్, కొయ్యడ వెంకన్న, దారా శ్రీనివాస్, వేల్పుల భాస్కర్ లను నియమించారు. అంతేకాకుండా మహిళా కార్యవర్గ కమిటీగా వై.లక్ష్మీబాయి, మేదిని లక్ష్మి, బడికల పుష్పలత, కనుకుంట్ల నిర్మల, రత్నకుమారి, మందా నిర్మల, అందే నాగమణి తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం ఈ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలోనూ, తిరిగి తెరిపించడంలోనూ, మొట్టమొదటిసారిగా అధికారిక కమిటీని నియమించడంలోనూ అవిరళ కృషిచేసి ఇటీవలనే సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా శాసన సభ్యులు కూనంనేని, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎస్ కే సాబీర్ పాషాలు ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా దళిత సంఘాల తరపున పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## ఆడపడుచులు అభివృద్ధిలో ముందుండాలి

**కొత్తగూడెం టౌన్, మహా:** పాల్వంచ నవ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ విద్యాభివృద్ధికి సహాయ సహకారాలు, నిరుద్యోగ మహిళలకు యువకులకు అనేక సేవలను అందిస్తుంటారు. అయితే ఉపాధిలో భాగంగా నవ మహిళ సాధికార కేంద్రంలో తాటి ఆకుల కళాకృతులు వివిధ రకాల యూనిఫామ్స్ కుట్టి విక్రయించడం ద్వారా వచ్చిన రూ. 1,50,000 నగదును మంగళవారం వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ ఆపరేషన్ రియర్ అడ్మిరల్ ఎల్.వి.శరత్ బాబు, జనరల్ మేనేజర్ సి.ఎస్.ఆర్ ఎంజిఎం ప్రసాద్ చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవే లక్ష్యంగా పాల్వంచ నవ లిమిటెడ్ కార్పొరేట్ ముందుకు పోతుందని పేర్కొన్నారు. అనేకమందికి వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నట్లుగా తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆ కుటుంబం అప్పుడు ఆనందమయంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ జెండా ఎగిరేలా కృషి చేయాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 మహా:** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా కృషి చేయాలని ఎన్నికల మండల పరిశీలకులు రామూర్తి నాయక్ పిలుపునిచ్చారు. మండలం లోని కోరట్లగూడెం ఎంపీటీసీ పరిధిలోని ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం గ్రామాలలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధి పనులే అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఎన్నికలలో వ్యక్తిగత విబేదాలు వీడి...పార్టీ "అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెననపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, తమ్మినేని నవీన్, వెంకటరెడ్డి, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, యం.వెంకన్న, కుక్కల హనుమంతరావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, బచ్చలకూరి నాగరాజు, వడ్డె జగన్, పులిమి వీరారెడ్డి, సైదయ్య, కొలికపొంగు సీతారాములు, కొచ్చేర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని పుల్లమ్మ, తురక పాపయ్య, మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక ర్యాంపులపై దాడులు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 మహా :** ఇసుక ర్యాంపుల పై అధికారులు దాడులు చేశారు. మండలం లోని రామచంద్రాపురం ఏటి లో తెప్పల పై ఇసుకను తీసుకొచ్చి... ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు మూకుమ్మడి దాడులు చేశారు. మంగళవారం ఇసుక క్వారీల వద్ద కు తహాశీల్దార్ వి.వెంకటేశ్వర్లుఆధ్వర్యంలో దాడులు చేశారు. అప్పటి కే ఇసుక ను లోడు చేస్తున్న మూడు ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకున్నారు. తెప్పలను రెవిన్యూ సిబ్బంది ద్వంసం చేశారు. మూడు ట్రాక్టర్లను స్థానిక పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసినట్లు తహాశీల్దార్ తెలిపారు. ఈ దాడులో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్లు ఆలస్యం మధు, అల్లం రవికుమార్, జీపీవోలు రామదాసు, బాలరాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్వోకు స్వాగతం చెప్పిన తల్లాడ గోల్డ్ షాప్ అసోసియేషన్

**తల్లాడ సెప్టెంబర్ 30, ( మహా ):** తల్లాడ ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం చెప్పిన తల్లాడ గోల్డ్ షాప్ అసోసియేషన్. ఆమేరకు మంగళవారం ఉదయం తల్లాడ పట్టణానికి చెందిన పలువురు గోల్డ్ షాప్ యజమానులు నూతనంగా తల్లాడ మండలానికి బదిలీపై వచ్చిన ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వాగతం చెప్పారు.తల్లాడ మండల ప్రజలకు మీ అపారమైన సేవలు అందించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరమైన సంక్షేమ ఫలాలు అందించి ప్రజల మన్నలను పొందుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత గోల్డ్ షాప్ అసోసియేషన్ తల్లాడ మండల అధ్యక్షులు రాయల గోవిందరావు, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు శేషభూషణం కుమారుడు బాసోజు చంద్రశేఖరరావు, గోల్డ్ షాప్ యజమానులు ఎర్రి నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు ఎమ్మార్వో ను సన్మానించిన వారిలో ఉన్నారు.



## జాతర ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు

**కారేపల్లి, మహా:** దసరా సందర్భంగా పెద్దఎత్తున జరిగే జాతరలో ఏర్పాట్ల ను డిప్యూటీ పోలీస్ కమీషనర్ ప్రసాదరావు, అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ తిరుపతిరెడ్డిలు పరిశీలించారు. మంగళవారం కోటమైసమ్మ ఆలయంను సందర్శించిన వారు జాతర ఏర్పట్లపై దేవదాయశాఖ అధికారులు, ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావులతో చర్చించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపుపై సమీక్షించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలని డీసీపీ సూచించారు. జాతరలో నిరంతరం పోలీసు నిఘా కొనసాగుతుందన్నారు. వీరి వెంట సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపి, ఆలయ అధికారులు పగడాల మోహన్‌కృష్ణ, పర్సా సాయిలలిత్ ఉన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన

## ఊరు వెళ్తున్నారా విలువైన నగలు, డబ్బులు జాగ్రత్త

**జూలూరుపాడు, సెప్టెంబర్ 30, (మహా):** పట్టణ, పల్లె ప్రాంతం అనే తేడా లేకుండా విపరీతంగా సెల్ ఫోన్ వాడకం పెరిగిన నేపథ్యంలో అదే స్థాయిలో ప్రజలు సైబర్ మోసగాళ్ల బారిన పడి ఖాతాలు ఖాళీ చేసుకుంటున్నారు. సైబర్ నేరాలపై అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, అవగాహన కల్పిస్తున్న, కొత్త ఎత్తులతో ప్రజలను మధ్యపెట్టి డబ్బులు లూటీ చేస్తున్న సంఘటనలు నిత్యం వార్తల్లో చూస్తున్నాం. ఈ క్రమంలోనే జూలూరుపాడు ఎస్సై బి రవి ఆదేశానుసారం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట సైబర్ మోసాలపై ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సెల్ ఫోన్ వాడకం పెరగడంతో పాటు, సైబర్ నేరాలు కూడా పెరుగుతున్న సందర్భంలో ప్రజలంతా సెల్ ఫోను వాడకంలో చాలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఫోను కు వచ్చే అనవసరమైన మెసేజ్ లు కానీ, వెబ్ లింకులు కానీ, గుర్తుతెలియని ఫోన్ కాల్స్ ను కానీ ఓపెన్ చెయ్యకూడదని తెలిపారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఖాతా వివరాలు గానీ,



వ్యక్తిగత వివరాలు కానీ, ఓటీపీలు కానీ అడిగినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని అన్నారు. ఎప్పటికప్పుడు సైబర్ మోసాల గురించి తెలుసుకొని, అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అదే విధంగా పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్లే ప్రయాణికులు ఇంట్లో ఉన్న విలువైన బంగారు ఆభరణాలు, డబ్బులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, వీలైతే ఇంటి పక్కన వారికి, లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాస చారి, రత్నం, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ బహుమతులు

## బతుకమ్మ స్ఫూర్తితో పోరాటాలు

**కారేపల్లి, మహా :** బతుకమ్మ సంబరాలలో భాగంగా ఐద్వా సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం బహుమతులను అందజేశారు. మాణిక్యారంలో జరిగిన బతుకమ్మ వేడుకలలో బతుకమ్మలను అందగా పేర్చి ఆట పాటలతో అలరించిన మహిళలకు ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి చేతుల మీదిగా బహుమతులను



అందజేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ప్రతికగా కులమతాలకు అతీతంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారన్నారు. బతుకమ్మ వేడుకల స్ఫూర్తితో మహిళల హక్కుల సాధన, వివక్షత, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమాలలోకి మహిళలు రావాలని కోరారు. మనువాద సిద్ధాంతాన్ని బీజేపీ సమర్థిస్తూ మహిళల అణచివేతకు మద్దతు ఇస్తుందన్నారు. మహిళలకు సమాన హక్కులు..., మనువాదానికి వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా మాణిక్యారం అధ్యక్ష కార్యదర్శులు పోతర్ల సునీత, మేకల స్వరూప, నాయకురాళ్లు మేకల స్వరూపరాణి, బూసరాజు నాగమణి, అజ్మీర సునీత, భవాని, రాజమ్మ, ప్రమీల, విజయనిర్మల, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు నాయకులు వల్లపు లింగయ్య, పోతర్ల నాగేశ్వరరావు, బూసరాజు రామకఅష్ణ, మేకల సురేష్, కుంచారు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**భద్రాద్రి బ్యూరో, మహా:** ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి, గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక




సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా గ్రామపంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనున్నదని పేర్కొన్నారు. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు.జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, ఏ ఈ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఈడీ లైట్లు వితరణ

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మాదారం గ్రామపంచాయతీకి మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్-ఉమారాణి దంపతులు రూ.15వేల విలువైన రెండు హైార్టింగ్ ఎల్ఈడీ లైట్లను అందజేశారు. మాధారం గ్రామపంచాయతీ పరిధిలోని మాధారం, గోవింద్‌తండా గ్రామాల్లో పండుగల సందర్భంగా వినియోగించటానికి గ్రామస్తుల కోరికతో మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ లైట్లను అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడిన్కెనా నాకు అవకాశం కల్పించటంతో మాధారంను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపానని తెలిపారు. మరింత సేవకు తనకు ప్రజాశీర్వాదం కావాలనికోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు భాగం నాగేశ్వరరావు, పాపినేని సత్యనారాయణ, కిలారి వెంకటేశ్వరావు, మంకిని చిన్న పెద్ద సైదయ్య, తుమోజు రామ్మూర్తి, కాసాని లక్ష్మీనారాయణ, కొల్లి వీరయ్య, కిలారి అప్పారావు, బట్టు సంగయ్య, పాపినేని నాగేశ్వరావు, రావుల నాగేశ్వరరావు, పూనెం ఎర్రయ్య, అజ్మీరా వెంకటేశ్వర్లు, బానోత్ శ్యామలాల్, బట్టు నరసయ్య, గుంపెనపల్లి నరసింహారావు, గుర్రం ప్రభాకర్, కుర్ర శీను, సక్రు తదితరులు పాల్గొన్నారు.



# చైర్మన్ గిరిపైనే దృష్టి!

- జెడ్పిటిసి పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్న వైనం
- టికెట్ల కోసం ఇప్పటినుండే ప్రధాన పార్టీల వారిని సంప్రదింపులు
- స్థానికంగా రిజర్వేషన్లు కలిసి రానివారికి దూరప్రాంతాలకు వెళ్లి పోటీకి సై
- పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ పదవి జనరల్ కావడంతో జిల్లా కేంద్రంలోని ప్రధాన సెంటర్లలో రాజకీయ చర్చ ఊపందుకుంది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి, నోటిఫికేషన్ విడుదల కావడంతో ప్రధాన పార్టీలవారు జడ్పిటిసి ఇతర స్థానాల్లో పోటీ చేసేందుకు ఇప్పటి నుండే వ్యూహరచనలు చేస్తున్నారు. కొందరైతే జడ్పీ స్థానాల్లోనే పోటీ చెయ్యాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. స్థానికంగా ఉన్న కొందరి రాజకీయ నాయకులకు రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో ఎక్కడైతే రిజర్వేషన్లు ఉన్నాయో అక్కడికి వెళ్లి పోటీ చేయాలనే ఆలోచనలు ఉన్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతుంది. పోటీ చేయాలనుకునేవారు ఇప్పటినుండే ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చైర్మన్ పదవి దక్కించుకోవాలనే ఆకాంక్ష నేపథ్యంలో ఒక్కసారిగా జిల్లాలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. మరోవైపు బీసీలకు జడ్పీటీసీ రిజర్వేషన్లు పెరగడంతో బీసీల్లో ఉత్సాహం నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీ చైర్మన్ తో పాటు జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల రిజర్వేషన్ల ఖరారుతో రాజకీయం వాతావరణ వేడెక్కింది. గతంలో జడ్పీ చైర్మన్ ఎస్టీ జనరల్ గా ఉంది. ఎస్టీలు ఎక్కువగా ఉన్న ఈ రిజర్వేషన్ ఎస్టీలకు అయ్యే అవకాశం ఉందనే దానితో రాజకీయ నాయకులు పెద్దగా దృష్టి పెట్టలేదు. కానీ ఈసారి జడ్పీ చైర్మన్ రిజర్వేషన్ జనరల్ కావడంతో నాయకులలో ఆశలు మొదలయ్యాయి. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సిపిఐ సిపిఎం, న్యూడెమోక్రసీ ఇతర పార్టీలో తమకు సరైన పదవులు రాని వారంతా జడ్పీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు తమ అనుచరులతో మంతనాలు జరుపుతున్నారు. జడ్పీ టికెట్ కోసం పలువురు ప్రధాన పార్టీల పార్టీముఖ్యులతో సంప్రదింపులు కూడా చేస్తున్నట్లు కొందరు కార్యకర్తలు బహిరంగంగా మాట్లాడుకోవడం గమనార్హం.




## జడ్పిటిసి పోటీకి రంగం సిద్ధం..

జడ్పిటిసి పోటీకి ప్రధాన పార్టీలలో ఉండే బీసీ వర్గాలవారు పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతుంది. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్లను అమలు చేసింది. దీంతో జిల్లాలో 22 జడ్పీటీసీలకు గానూ తొలి సారిగా ఏడు జడ్పీటీసీలు బీసీలకు రిజర్వ్ కావడంతో బీసీ సామాజిక వర్గాల్లో ఆనందం అంతా ఇంతా లేదు. మరో వైపు జడ్పీ చైర్మన్ జనరల్ కావడంతో జడ్పీ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా బీసీలు పావులు కదుపుతున్నారు. ఇదిలా ఉండగా జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావడం నోటిఫికేషన్ వెలువడడంతో పల్లెల్లో ఎన్నికల కోలాహలం మొదలైంది. జడ్పీటీసీ, ఎంపీటీసీల టికెట్ల కోసం పెద్ద ఎత్తున ఆశావహులు రంగంలోకి దిగుతున్నారు. అంతేకాకుండా పోటీ చేసి గెలిచే ఈ విధంగా వ్యూహరచనలు సైతం చేస్తున్నట్లుగా ఏజెన్సీ ప్రాంతాల్లో చర్చ కొనసాగుతుంది.

## ట్రాక్టర్ కింద పడి యువకుడు మృతి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 మహా:** రోడ్డు ప్రమాదంలో రెండు బైక్ లు డీకొని కింద పడటంతో ట్రాక్టర్ మీద నుంచి వెళ్లటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన కొచ్చేర్ల బాలకృష్ణ (35) అనే సుతారీ మేస్త్రీ రోజు మాదిరిగానే మంగళవారం పనికి వెళ్లాడు. రాత్రి ఇంటికి బైక్ పై తిరిగి వస్తుండుగా...రాజేశ్వరపురం వద్ద సాగర్ కాలువ సమీపంలోకి రాగానే నేలకొండపల్లి నుంచి కూసుమంచి వెళ్తున్న మరో బైక్ ఎదురెదురుగా వచ్చి డీకొన్నాయి. ఈప్రమాదంలో బాలకృష్ణ రోడ్డు పై పడటంతో వెనక నుంచి వస్తున్న ట్రాక్టర్ సదరు వ్యక్తి పై నుంచి వెళ్లటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో బైక్ పై ఉన్న వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. ఘటనా స్థలంకు పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.





## ఎన్నికల విజయవంతనికి సహకరించాలి

**భద్రాద్రి బ్యూరో, మహా:** జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఎన్నికల నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల అభ్యర్థుల ఖర్చుల నమోదు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు తెలియజేశారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించి ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో జరిగే రాజకీయ సమావేశాలు, సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాల పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు తదితర కార్యకలాపాలు నిషితంగా పరిశీలించబడతాయని వాటికి అయ్యే ఖర్చులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వకుండా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ముద్రణలు చేయరాదని ఎన్నికల ఫ్లెక్సీలపై ముద్రిస్తున్న వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు తప్పనిసరి అన్ని పార్టీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయాలు మసీదులు చర్చిలు ప్రార్థనా స్థలాలలో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ ఎన్నికల నిర్వహణపై వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పీ సీఈవో కొండూరు చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అజ్మీర సురేష్, భారతీయ రాష్ట్ర సమితి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ(ఎం)సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ గౌని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతర చూద్దాం

- కోట మైసమ్మ జాతరకు ఎల్లోద్దాం రండి
- ఐదు రోజులు నిరంతరంగా శ్రీకోటమైసమ్మ జాతర
- 2 నుంచి జాతర ప్రారంభం
- వినోదానికి జాతరలో ప్రాధాన్యత

**కారేపల్లి, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద జాతర కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ తల్లిజాతం. దసరా వచ్చిందంటే సింగరేణి కాలరీస్ పరిసర ప్రాంతాలలో జాతర సందడి నెలకొంటుంది. విజయదశమి రోజున ప్రారంభమయ్యే శ్రీకోటమైసమ్మతల్లి జాతర ఐదు రోజులు పాటు రాత్రి పగలు నిరంతరాయంగా సాగుతుంది. ఈనెల 12న నుండి ప్రారంభమయ్యే కోటమైసమ్మ తల్లి జాతర అన్ని హంగులతో ముస్తాబైంది. జాతర రాత్రి సమయాల్లో విద్యుత్ వెలుగులతో జాతర ద్వేదీపమానంగా వెలుగొందుతుంది. పత్తి, మొక్కజన్న, పెసర, నువ్వులు వంటి పంటలు రైతుల చేతికి వస్తున్న దశలో ఈ జాతర జరుగుతుండటంతో రైతు కుటుంబాలు ఇంటిల్లి పాది జాతరకు వచ్చి అనందంగా గడుపుతారు. ఖమ్మం జిల్లా నుండి కాక భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన వేలాది మంది ఈ జాతరకు తరలివస్తుంటారు. ఈ జాతరకు వచ్చే భక్తులు అమ్మవారిని దర్శించుకోవటంతో పాటు జాతరలో ఏర్పాటు చేసే వినోదాత్మక కార్యక్రమాల్లో పాలుపంచుకోని సందడి చేస్తారు. ఈఏడాది జాతరలో కుటుంబ సమేతంగా వినోదం కోసం పెద్దపెద్ద జాయింట్‌వీల్, క్రాస్‌వీల్, కొలంబస్, బ్రేక్‌డ్యాన్స్, డ్రాగెన్ ట్రైన్, చిన్న పిల్లకు రంగురాట్నం, గంద్రంగా తిరిగే కారు, బైక్, ఇంద్రజాల ప్రదర్శన వంటి వినోదాంశాలను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే వారు వినోదాత్మక కార్యక్రమాల్లో ఉత్సహంగా గడిపేలా ఏర్పాటు చేశారు. ఈ జాతర సంబంధించి ప్రత్యేక కథనాలు ఉన్నాయి.



### రక్షణ కోసం కట్టిన కోట ...

500 ఏండ్ల క్రితం ఉసిరికాయలపల్లి ప్రాంతంలో దట్టమైన ఆడవి ఉండి కౄరజంతువుల భారిన పడి పశువులు, మనుషులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈక్రమంలో తమను రక్షించమని అమ్మవారిని కోరుతూ గుట్టమీద కోటను నిర్మించి దానికి కోటమైసమ్మగా నామకరణం చేశారని ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మ ఆలయ విశిష్టతను నవతెలంగాణకు వివరించారు. 1948వ సంత్సరంలో పర్సా క్రిష్ణారావు%-%దమయంతి దంపతులు అమ్మవారి శిల్పంను తయారుచేయించి అక్కడ ప్రతిష్టించటం జరిగిందని అర్చకులు తెలిపారు. అప్పటి నుండి నేటి వరకు అక్కడ ఉత్సవాలు వీరి కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించటం అనావాయితీగా జరుగుతుందన్నారు.

### జాతర పట్టని ప్రభుత్వ శాఖలు

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ జాతర వేలాది మందితో నడుస్తుంది. అతి పెద్ద జాతరైన కోటమైసమ్మ జాతరను ప్రభుత్వ శాఖలకు పట్టటం లేదు. జాతర మూడు రోజులు మాత్రం పోలీసు శాఖ బంద్ బస్తు, వైద్యశాఖ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తుంది. రెవిన్యూ శాఖ, ఆర్&బి, సింగరేణి సంస్థలు జాతర పట్ల చిన్నచూపు చూస్తున్నాయి. జిల్లాలో జరిగే ఇతర జాతరలతో పోలిస్తే కోటమైసమ్మ జాతరకు వేలాది జనం వస్తున్నారనటంలో సందేహం లేదు. ప్రభుత్వం కొన్ని జాతర్లకు ప్రత్యేక అధికారిని నియమించి వారి పర్యవేక్షణలో జరుపుతుండగా కోటమైసమ్మ జాతరకు మాత్రం ఏ అధికారిని నియమించకుండా విస్మరిస్తున్నారు. ఈ జాతరకు వందలాది మంది ప్రయివేటు వాహనాల్లో వస్తుంటారు. ఈ జాతర సందర్బంగా ఆర్టీసీ కారేపల్లి మీదిగా బస్ సౌకర్యం కల్పిస్తే ఆర్టీసీ ఆదాయంతో పాటు ప్రజలు ఎంతో ఉపయోగకరం కానుంది. బస్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

### జాతర ఏర్పాట్లు పూర్తి - చైర్మన్, ఈవో

దేవదాయశాఖ ఆధ్వర్యంలో జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఇవో కొండకింది వేణుగోపాలచార్యులు తెలిపారు. ఇప్పటికే జాతరలో ఏర్పాటు చేసే దుకాణాలు, ఎగ్జిబిషన్, ఇతర వినోద సాధనాలకు వేలం పాట నిర్వహించామన్నారు. భక్తులకు ఇబ్బంది కల్గకుండా త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్లు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. సత్రాలు కూడా అందుబాటులో ఉంచామన్నారు. వాహన పూజలకు ప్రత్యేకంగా పూజారులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఇతర దేవాలయాల నుండి డిప్యూటేషన్‌పై సిబ్బందిని రప్పించటం చేస్తున్నామన్నారు.



# సింగరేణి చైర్మన్‌ని కలిసిన కోట

**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి ప్రధాన కార్యాలయంలో మంగళవారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివ శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి విద్యాభివృద్ధి గురించి వినతిపత్రం అందించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలను బలోపేతం చేయాలని కోరారు. నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు సింగరేణి విద్యాసంస్థల్లో చదువుకుంటున్నారని వీరి సంక్షేమం పట్ల శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి విద్యాసంస్థలకు కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకురావాలని సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలకు పూర్వ వైభవం తీసుకురావాలని కోటా శివశంకర్ పేర్కొన్నారు·

# డీలక్స్‌లో ఫ్రీ టికెట్ ఇవ్వాలంటూ బస్సును అడ్డుకొని మహిళ హల్ చల్



**ఖమ్మం, మహా :** డీలక్స్ బస్సు ఎక్కిన మహిళ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలంటూ హల్ చల్ చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇవాళ చోటు చేసుకుంది. లక్ష్మీ దేవిపల్లి మండలం శేషగిరినగర్ పంచా యతీకి చెందిన బోయ చిట్టి (36) కొత్త గూడెం బస్టాండ్లో ఖమ్మం వెళ్లే డీలక్స్ బస్సు ఎక్కింది. ఆధార్ కార్డు చూపుతూ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని కండక్టర్ ను అడిగింది. అయితే ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ బస్సుల్లోనే మహిళలకు ఫ్రీ టికెట్ ఇస్తారని, డీలక్స్ లో ఉచిత ప్రయాణం లేదని కండక్ట ర్ ఆమెకు చెప్పాడు. అయినా వినకుండా తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని ఆమె కండక్టర్ తో వాదనకు దిగింది. దాంతో కండక్టర్ చిట్టిని చుంచుపల్లి మండలం విద్యాన గర్ లో బస్సు నుంచి కిందికి దించాడు. దాంతో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినమహిళ బస్సుకు అడ్డుగా పడుకొని హల్ చల్ చేసింది. బస్సు కండక్టర్, తోటి ప్రయాణికులు చెప్పినా వినక పోవడంతో కండక్టర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకొని మహిళకు నచ్చజెప్పి పంపించారు. మహిళా ప్రయాణికురాలు బస్సుకు అడ్డంగా కూర్చోవడంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం

**భద్రాచలం, మహా:** ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు గోదావరి నీటిమట్టం 50 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. ఈరోజు ఉదయం గోదావరి నీటిమట్టం 48 అడుగులు దాటడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నీటిమట్టం పెరగడంతో భద్రాచలం నుంచి పలు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద గోదావరి నీటిమట్టం ఉధృతంగా ప్రవహించడంతో విద్యుత్ స్తంభాలు, స్నాన కట్టాల వద్ద మెట్లు వరదనీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట భవనం వరకు వరద నీరు చేరాయి. నీటిమట్టం ఉధృతంగా పెరగడంతో గోదావరి నదిలో స్నానాలు ఆచరించే భక్తులు నదిలోనికి వెళ్లవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ఐదో సారి గోదావరి వరదలు రావడంతో వివిధ రహదారులు మూసివేయడంతో లోతట్టు ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# ఇక్కడ గుంటుంది!

- మరమ్మతులు చేసేదెవరు..?
- ఇదే దారిలో క్యాంప్ కార్యాలయానికి ఎమ్మెల్యే ప్రయాణం
- అయినా సమస్యకు "నో" పరిష్కారం
- ఇప్పటికే అనేకమందికి గాయాలు
- ప్రాణాలు పోతే తప్ప అధికారులు స్పందించరా..?
- అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**భద్రాద్రి బ్యూరో, మహా:** ఇక్కడ గుంట ఏర్పడింది.. ఈ గుంట వల్ల అనేక మందికి గాయాలయ్యాయి.. అయినప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు... అధికారులు వచ్చి ఏదో చేస్తారని ఎదురుచూసిన ఫలితం లేకపాయే.. ప్రధాన సెంటర్లో గుంటపడి దీనివల్ల ఇబ్బంది పడుతున్న జనాన్ని చూసి చలించి పోయిన కొందరు ఏర్పడిన గుంట వద్ద.. ఎర్ర జెండా పెట్టి జాగ్రత్తగా చూసిపొండి అంటూ సూచికను ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడడం అత్యంత విచారకరం. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన ద్వారం ముందు తారు రోడ్డుపై గుంట ఏర్పడింది. ఈ గుంట ప్రమాదకరంగా మారి అనేక మందికి గాయాలకు కారణమవుతుంది. నిత్యం బస్సులు రాకపోకలు సాగించే మూలమలుపు వద్ద కూడా గుంట ఏర్పడితే దానికి మరమ్మతులు చేసే దిక్కు లేదు. ఈ సమస్య గత కొన్ని రోజులుగా ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో బస్టాండ్ సెంటర్లో ఉండే కొంతమంది ఆటో డ్రైవర్లు ప్రయాణికులు కలిసి ఏర్పడిన గుంట వద్ద ఒక ఎర్రజెండా పాతి జాగ్రత్తగా చూసి పొండి అంటూ సూచికను తాత్కాలికంగా ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం విచారకరం. ఇదే దారి గుండా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి రాకపోకలు కూడా సాగిస్తుంటారు. అయినా గుంట దుస్థితి మాత్రం మారకపోవడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గుంట వల్ల ప్రాణాలు పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తక్షణమే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఇదిలా ఉండగా బస్టాండ్ ముఖద్వారం వద్ద కూడా రహదారిపై కంకర కొట్టుకుపోయి గుంట ఏర్పడింది. దీంతో బస్సులు వచ్చి పోతున్న సమయంలో అవి మరమ్మత్తులకు గురవుతున్నాయి. చిన్న పనికి రోజుల తరబడి కాలయాపన చేస్తూ పట్టించుకోకపోవడం వల్ల బస్సులు మరమ్మత్తులకు గురవుతున్నాయి తప్ప సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. అధికారులు స్పందించకపోతే ప్రజలే స్వయంగా రహదారిపై ఏర్పడిన గుంటలను పూడ్చేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలిసింది.